నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
14 ఫిబ్రవరి 2024
పేజీలు 8

**పారదర్శక టీవీ**

ప్రపంచంలోనే తొలి వైర్‌లెస్, ట్రాన్స్‌పరెంట్ (పారదర్శక) స్మార్ట్ టీవీ 'ఓఎల్ఈడీ–టీ'ని ఎల్‌జీ జనవరి 8న ఆవిష్కరించింది. గాజు తెరతో కూడిన ఈ టీవీలోని జీరో కనెక్ట్ బాక్స్ ద్వారా వైర్‌లెస్ విధానంలో ఆడియో, వీడియో ఫైళ్లనూ పంపవచ్చు. ట్రాన్స్‌పరెంట్ మోడ్, బ్లాక్ మోడ్ (సంప్రదాయ పద్ధతి) రెండు విధాలుగా వీక్షించడం దీని ప్రత్యేకత.

# నాలుగు నెలల కాలం.. ఆరు గ్యారంటీలే కీలకం


## ఓటాన్ అకౌంట్ బడ్జెట్

- తెలంగాణ రాష్ట్ర ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో ఫిబ్రవరి 9న ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌ను కేవలం నాలుగు నెలలు అమల్లో ఉంటుంది. శాసన మండలిలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ప్రవేశపెట్టారు.
- ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ప్రకారం ఆరు గ్యారంటీల అమలుకు సర్కారు బడ్జెట్‌లో పెద్ద పీట వేసింది. మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, యువ వికాసం, గృహజ్యోతి పథకాల అమలుకు రూ.53,196 కోట్లు కేటాయించారు.
- మొత్తం బడ్జెట్ రూ.2,75,891 కోట్లు
- రెవెన్యూ వ్యయం– రూ.2,01,177 కోట్లు
- మూలధన వ్యయం– రూ.29,669 కోట్లు
- ద్రవ్య లోటు– రూ.53,227 కోట్లు
- రెవెన్యూ మిగులు– రూ.4,424 కోట్లు
- గ్యారంటీ హామీల తర్వాత గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, సాగునీటి పారుదల, విద్యుత్ శాఖలకు కేటాయింపుల్లో ప్రాధాన్యం ఇచ్చారు. రాష్ట్ర రాబడులను వాస్తవాలకు దగ్గరగా అంచనా వేసి దానికి అనుగుణంగా నిధులు కేటాయించినట్లు సర్కారు తెలిపింది.
- 2023–24 ఆర్థిక సంవత్సర బడ్జెట్ మొత్తం రూ.2.90 లక్షల కోట్లు ఉండగా, ప్రస్తుతం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో రూ.15 వేల కోట్లకు పైగా తగ్గించి రూ.2.75 లక్షల కోట్లకే రూపొందించారు.
- గత బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వ గ్రాంట్ల ద్వారా రూ.41 వేల కోట్లు వస్తాయని తెలిపారు. కానీ ఇప్పటివరకు కేవలం రూ.13,953 కోట్లు వచ్చాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఆర్థిక సంవత్సర (2024–25) రూ.21,075 కోట్లే వస్తాయని అంచనా వేశారు. గత బడ్జెట్‌తో పోలిస్తే ఈ బడ్జెట్‌లో ఏకంగా రూ.20 వేల కోట్లు తగ్గించడం వల్ల గత బడ్జెట్‌తో పోలిస్తే ఈ బడ్జెట్‌లో తగ్గిందని తెలుస్తుంది.

**ప్రధాన రంగాలకు కేటాయింపులు (రూ.కోట్లలో)**

| | |
|---|---|
| పంచాయతీ రాజ్ | 40,080 |
| నీటిపారుదల | 28,024 |
| సాంఘిక సంక్షేమం | 21,874 |
| విద్యారంగం | 21,389 |
| వ్యవసాయం | 19,746 |
| విద్యుత్ | 16,825 |
| పరిశ్రమలకు | 2,543 |
| పురపాలక శాఖ | 11,692 |
| ఐటీ శాఖ | 774 |
| ఎస్సీ సంక్షేమం | 21,874 |
| ఎస్టీ సంక్షేమం | 13,313 |
| మైనారిటీ సంక్షేమం | 2,262 |
| ఎస్సీ, ఎస్టీ గురుకుల భవన నిర్మాణాలకు | 1250 |
| బీసీ గురుకుల భవనాల నిర్మాణాలకు | 1546 |
| బీసీ సంక్షేమం | 8000 |
| వైద్య, ఆరోగ్యం | 11,500 |
| పశు సంవర్ధక శాఖ | 1993 |
| తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు | 500 |
| యూనివర్సిటీల్లో మౌలిక సదుపాయాలు | 500 |

**పోటీ పరీక్షల ప్రత్యేకం**



## మరికొన్ని అంశాలు




- పేదింటి ఆడపిల్లల వివాహానికి కల్యాణ మస్తు, షాదీముబారక్ కోసం రూ.3 వేల కోట్లు కేటాయించారు.
- గృహజ్యోతి పథకం కింద అర్హులైనవారికి ఉచిత విద్యుత్ కోసం రూ.2,418 కోట్లు కేటాయించారు.
- ఎన్నికల హామీ మేరకు పింఛన్ల సాయం (ఆసరా పథకం) సాధారణ పింఛన్లు రూ.4000, దివ్యాంగుల పింఛన్లు రూ.6000 ఇచ్చేందుకు రూ.22,000 కోట్లు కేటాయించారు. మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం అమలుకు రూ.4500 కోట్లు కేటాయించారు.
- ఉపాధిహామీ పథకానికి రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద రూ.1700 కోట్లు కేటాయించారు.
- మిషన్ భగీరథకు రూ.600 కోట్లు కేటాయించారు.
- గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్– సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ) పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పథకానికి రూ.2500 కోట్లు కేటాయించారు. గ్రామాల్లో ప్రస్తుతం 4.3 లక్షల స్వయం సహాయక బృందాల్లో 46.68 లక్షల మంది సభ్యులు ఉన్నారు.
- రహదారి సౌకర్యంలేని 3,177 ఆవాసాలకు పక్కా రోడ్లు నిర్మించాలని, 992 గ్రామాలతో వాటిని అనుసంధానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని కోసం పంచాయతీ రాజ్ రోడ్లకు రూ.4,904 కోట్లు కేటాయించారు.
- పర్యాటక రంగం అభివృద్ధి కోసం ఈ బడ్జెట్‌లో రూ.205.33 కోట్లు కేటాయించారు.
- సాగునీటి మొత్తం రూ.28,024 కోట్లు కేటాయించగా, దీనిలో గతంలో తీసుకున్న రుణాలకు అసలు, వడ్డీ తిరిగి చెలించేందుకు రూ.17,113 కోట్లు నిర్దేశించారు. అంటే 60 శాతానికి పైగా వడ్డీ చెల్లింపులకు కేటాయించారు.
- మేడారం జాతరకు రూ.110 కోట్లు కేటాయించారు.
- రుణమాఫీ పథకం విధివిధానాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. అయితే బడ్జెట్ నుంచి ఈ పథకానికి నేరుగా నిధులు కేటాయించడం లేదు. బ్యాంకర్లతో చర్చలు జరిపి, రుణమాఫీకి సంబంధించిన మొత్తాన్ని వాయిదాల పద్ధతిలో ప్రభుత్వమే చెల్లించేందుకు ప్రయత్నాలు చేస్తుంది.
- రాష్ట్రంలో వచ్చే వానాకాలం సీజన్ నుంచే పంట బీమా పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ఆధారంగా చేసుకుని పశ్చిమ బెంగాల్ తరహాలో కొత్త పథకాన్ని అమలు చేయనుంది. రైతుల తరపున రాష్ట్ర ప్రభుత్వమే పీమియం చెల్లించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఎలాంటి ప్రకృతి విపత్తులు వచ్చినా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. కౌలు రైతులకు కూడా రైతు బీమా పథకం అమలు చేయాలని నిర్ణయించింది.

## సాగుభూమికే రైతు భరోసా

- సాగు చేస్తున్న భూములకు తప్పకుండా రైతు భరోసా పథకాన్ని అందజేస్తామని, దీనిపై పరిమితి లేదని, అదే సమయంలో జాతీయ రహదారుల కింద, ఇళ్ల స్థలాలకు పోయిన భూములకు, గుట్టలు, రాళ్లురప్పలు ఉన్న, చెట్లు మొలిచిన భూములకు ఈ పథకం వర్తించదని సీఎం వెల్లడించారు.

**అప్పుల భారం (రూ.కోట్లలో)**

| సంవత్సరం | పాతబాకీలపై వడ్డీ చెల్లింపులు | అసలు మొత్తాలకు చెల్లింపులు | కొత్త రుణాలు |
|---|---|---|---|
| 2022–23 | 21,821.21 | 11,987.09 | 45,143.40 |
| 2023–24 | 22,407.67 | 12,606.09 | 47,175.68 |
| 2024–25 (అంచనా) | 22,751.82 | 17,001.36 | 68,585.21 |

- ఈ పథకం కింద పంట పెట్టుబడి సాయం అందించేందుకు రూ.14,800 కోట్లు కేటాయించారు. కౌలు రైతులకు కూడా ఈ పథకాన్ని కేటాయించారు. ఈ పథకం కింద రైతులతో పాటు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15 వేలు, రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేల చొప్పున ఇస్తామని తెలిపారు.
- నకిలీ విత్తనాలను అరికట్టేందుకు నాణ్యమైన విత్తన అభివృద్ధి కోసం నూతన విత్తన విధానం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని కోసం రూ.10 కోట్లు కేటాయించారు.



**బడ్జెట్ సమగ్ర స్వరూపం (రూ.కోట్లలో)**

| | 2022–23 (వాస్తవ) | 2023–24 (వాస్తవ) | 2023–24(సవరించిన అంచనా) | 2024–25 (బడ్జెట్ అంచనా) |
|---|---|---|---|---|
| రెవెన్యూ వసూళ్లు | 1,59,350 | 2,16,566 | 1,78,173 | 2,05,601 |
| మూలధన వసూళ్లు | 45,143 | 73,106 | 47,175 | 68,585 |
| మొత్తం వసూళ్లు | 2,04,493 | 2,89,672 | 2,25,348 | 2,74,186 |
| రెవెన్యూ వ్యయం | 1,53,406 | 2,11,685 | 1,69,141 | 2,01,177 |
| మూలధన వ్యయం | 17,881 | 37,525 | 24,178 | 29,669 |
| రుణాలు, అడ్వాన్సులు | 21,248 | 28,479 | 18,699 | 28,043 |
| రుణాల చెల్లింపు | 11,987 | 12,607 | 12,606 | 17,002 |
| మొత్తం వ్యయం | 2,04,522 | 2,90,296 | 2,24,624 | 2,75,891 |
| రెవెన్యూ మిగులు | 5,943 | 4,881 | 9,031 | 4,424 |
| ద్రవ్య లోటు | 32,856 | 38,234 | 33,785 | 53,227 |

- మహిళలకు ఉచిత ప్రయాణం పథకం కోసం ఆర్టీసీకి ఎన్ని నిధులు ఇస్తారన్న విషయంపై స్పష్టత లేదు.
- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇళ్లు లేనివారికి ఇంటి స్థలం, ఇంటి స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల సాయం అందించాలని నిర్ణయించింది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం రూ.7,740 కోట్లు కేటాయించారు.



## తగ్గిన జీఎస్‌డీపీ వృద్ధి రేటు

- 2022–23లో జీఎస్‌డీపీ రూ.13,02,371 కోట్లు ఉండగా, 2023–24లో రూ.14,49,708 కోట్లుగా ఉన్నట్లు తెలియజేస్తారు. 2022–23లో జీఎస్‌డీపీ వృద్ధి రేటు 14.7 శాతం ఉండగా, ఈ ఆర్థిక సంవత్సరంలో 11.3 శాతం ఉన్నట్లు ప్రభుత్వం అంచనా వేసింది.
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర తలసరి ఆదాయం అంచనా రూ.3,43,287. గతేడాది తలసరి ఆదాయం రూ.3,09,912.
- 2023–24 రాష్ట్ర ఆర్థిక వృద్ధిరేటు 6.5 శాతం కాగా గతేడాది 7.5 శాతం.
- ప్రాథమిక రంగాల్లో కీలకమైన వ్యవసాయ రంగం పంటల స్థూల విలువ 6.8 శాతం తగ్గింది. 2022–23తో పోలిస్తే రూ.49,059 కోట్ల నుంచి ప్రస్తుతం రూ.45,723 కోట్లకు పడిపోయింది.

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

